డ్రైనేజీ వ్యవస్థ బాగుచేయక

రైతాంగానికి అపార నష్టం

డీఆర్‌ఓని కలిసిన సీపీఐ ప్రతినిధి బృందం

విశాలాంధ్ర - అమలాపురం : పంట కాలువలు, బోదెలు మూసుకుపోయి డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా తయారైం దని, ప్రభుత్వం వెంటనే డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టా లని సీపీఐ నాయకుల ప్రతినిధి బృందం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డీఆర్‌ఓను డిమాండ్ చేసింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు దేగా ప్రభాకర్, జిల్లా కార్యదర్శి కె. సత్తిబాబు, రైతు సంఘం నాయకుడు చెల్లుబోయిన కేశవ శెట్టి, అడపా సత్యనారాయణ, చెల్లుబోయిన తాతాజీలతో కూడిన నాయకుల ప్రతినిధి బృందం డిఆర్‌ఓ సీహెచ్ సత్తిబాబును కలిసి రైతుల కష్టాలను వివరించారు. డ్రైనులు, బోదెలు మూసుకుపోవటం వల్ల పొలాల్లో మూడు అడుగుల మేర ముంపునకు గురైందని నారుమళ్లు అంది వచ్చినా వరినాట్లు వేయటానికి దారిలేక రైతులు నష్టపోతున్నారని వివరించారు. రాజోలు దీవిలో పంటచేలన్నీ మునిగిపోయాయని, వెంటనే డ్రైన్స్ మరమ్మత్తులు చేయించి ముంపు బారీ నుండి రైతుల్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. సమస్యను కలెక్టర్‌కు వివరించి పరిష్కారం అయ్యేలా చూస్తానని డీఆర్‌ఓ హామీ ఇచ్చారు.

రక్తదానంతో ప్రాణదానం

విశాలాంధ్ర - అనపర్తి : రక్త దానంతో అత్యవసర పరిస్థితుల్లో రోగికి, ప్రమాద ఘటనల్లో గాయపడిన వారికి అందించి వారిని బతికించ వచ్చని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో మనం సైతం సేవా ఫౌండేషన్ (కొప్పవరం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాలు కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధినేత ఎస్వీ నాగిరెడ్డి, జెడ్‌పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, అనపర్తి, కొప్పవరం సర్పంచ్లు వారా కుమారి, బుల్లి మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి (పొలమూరు) మాజీ సర్పంచ్ తాడి సూరా రెడ్డి, తేతలి నారాయణరెడ్డి, గొలుగూరి దుర్గా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు అడ్డంగా కంకర, మట్టి గుట్టలు

విశాలాంధ్ర - గోకవరం : మండల కేంద్రమైన గోకవరం మేజర్ గ్రామ పంచాయతీలో రోడ్లకు అడ్డంగా కంకర ఇసుక, మట్టి గుట్టలు వేయడంతో వాహన చోదకులు, విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆర్టీసీ డిపో దగ్గర నుంచి పద్మప్రియ థియేటర్, కెవిఎస్ డిగ్రీ కాలేజ్, సూర్య ఫంక్షన్ హాల్, గోకవరం కో ఆపరేటివ్ సొసైటీకి వెళ్లే రోడ్లు నిత్యం రద్దీగా ఉంటాయి. సినిమాకు వెళ్లే ప్రేక్షకులు కాలేజీలకు, స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు కో ఆపరేటివ్ సొసైటీకి పనుల మీద వచ్చే రైతులు సూర్య ఫంక్షన్ హాలుకువచ్చే ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటున్నది. ఒక్కొక్కసారి ఈ ఇసుక కంకర మట్టిగుట్టలను వాహన చోదకులు గుద్దుకుని తీవ్ర గాయాల పాలై ఆసుపత్రికి వెళ్ళిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా గోకవరం మేజర్ గ్రామ పంచాయతీ సిబ్బంది ఈ విషయాన్ని పట్టించుకుని పంచాయతీ రోడ్లకు అడ్డంగా వేసిన కంకర, ఇసుక, ఇటుక, ఇసుప వూసలను తొలగించాలని గ్రామ ప్రజలు వాహన చోదకులు, విద్యార్థులు ముక్త కంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.

రైతులు దళారుల్ని నమ్మి మోసపోవద్దు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని వ్యవసాయ శాఖ డీఈవో ఎన్. విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మండలంలో సిరిపురం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటను దళారీలకు అమ్మకుండా నేరుగా రైతు భరోసా కేంద్రల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వమే ధాన్యాన్ని కొంటుందని ఆయన తెలిపారు. ధాన్యాన్ని ఎండ బెట్టుకోవాలని తేమ శాతం 17 దాటకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. రైతు రవాణా చార్జీలు, హమాలీల చార్జీలు, రైతు ఎకౌంటులో జమ చేయబడుతుందని, రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సెరికల్చర్ అధికారి బి. రామరాజు, జెడిఏ ఆఫీస్ ఏవో గాయత్రి, ఇన్చార్జ్ ఏడిఏ గంగాధర్, మండల వ్యవసాయ అధికారి బి. జ్యోతి, బి. మణికంఠ సిబ్బంది, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ టీమ్‌కు ఆదిత్య విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన కె. థాన్‌ముమ్ జెఎన్‌టియుకె బాస్కెట్ బాల్ టీమ్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ తెలిపారు. ఇటీవల రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్‌లో నిర్వహించిన జెఎన్‌టియుకె బాస్కెట్ బాల్ సెలక్షన్స్, శిక్షణా శిబిరంలో విశేష ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ టీమ్‌కు ఎంపిక కావడం అభినందనీయమని డాక్టర్ రమేష్ అన్నారు. ఈ సందర్భంగా థాన్‌ముమ్‌ను డీన్ డాక్టర్ పిఎస్‌వివి ఎస్‌ఆర్ కుమార్, ఫీజికల్ డైరెక్టర్స్ డాక్టర్ ఎన్. రవిశంకర్‌రావు తదితరులు అభినందించారు.

ఒమ్మి నూకరాజు జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గండేపల్లి : ప్రముఖ పారిశ్రామికవేత్త, రాజకీయవేత్త, శ్రీ స్వామి వివేకానంద విద్యాసంస్థల చైర్మన్ కీ.శే. ఒమ్మి నూకరాజు 81వ జయంతి సందర్భంగా వారి కుమారుడు వైయస్ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం అసెంబ్లీ పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్, వారి మనుమరాలు ఒమ్మి లక్ష్మీతేజస్వి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు, తొలుత ఒమ్మి నూకరాజు



విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సుమారు 200 మందికి యాపిల్స్ పంపిణీ చేశారు. స్థానిక ప్రత్యేక అవసరాలు కల పిల్లల స్కూల్ భవితా స్కూలులో 25 మంది పిల్లలకు స్వెటర్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూకరాజు సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నక్కా శ్రీను, ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను, ఆకుల శ్రీధర్, చెరుకూరి జయరాజ్, పంపనబోయిన అప్పాజీ, నీలపల్లి అప్పారావు, ఒమ్మి సూర్యారావు, ఒమ్మి రామారావు తదితరులు పాల్గొన్నారు.

పందులను నిర్మూలించకపోతే ఆత్మహత్యే శరణ్యం

కౌలు రైతుల రాస్తారోకో

విశాలాంధ్ర - ఏలేశ్వరం : తమ పంట పొలాల్లో పందులు, కోతులు దాడి చేసి పంటను నష్టపరుస్తున్నందున వాటిన అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని లేని పక్షాన తమకు ఆత్మహత్యలే శరణ్యమని కౌలు రైతులు స్థానిక బాలాజీ సెంటర్ వద్ద రాస్తారోకో చేపట్టి అనంతరం ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ విశ్వనాథ శాస్త్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సమన్వయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గతంలో అనేకసార్లు నగర కమిషనర్‌కు తహసీల్దార్ ద్వారా వినతిపత్రాలు అందజేశామన్నారు. గతంలో తూతూ మంత్రంగా పందులను నిర్మూలన కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు చేపట్టినా ఫలితం లేకపోయిందన్నారు. సందక అప్పలరాజు అనే కౌలు రైతు 8 ఎకరాల వరి పంటను మూడు సంవత్సరాల నుండి పండిస్తూ ఉంటే మూడు లక్షల రూపాయలు నష్టం వాటిల్లి అప్పుల పాలై దిక్కుతోచని పరిస్థితికి వచ్చాడన్నారు. ప్రభుత్వ అధికారులు తక్షణం ఈ సమస్యను 15 రోజులలో పరిష్కరించకపోతే ప్రభుత్వ ఆఫీసుల వద్దనే నిరాహార దీక్షలు చేయటానికి సిద్ధంగా రైతులందరూ ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా సీపీఐ ఎంఎల్ నాయకులు వినోద్ మిశ్రా, ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు, సామాజిక కార్యకర్త ఎండి అధికారి, రైతులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి

జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఉన్నత స్థానంలో నిలిపేందుకు సమష్టిగా కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా పిలుపు నిచ్చారు. గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కాకినాడ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ కృతికా శుక్లా..జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగు భాష మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కోరుతూ పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం చాలా గొప్పదని పేర్కొన్నారు. ఇలాంటి మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించు కుంటున్నామని.. వారి సేవలను స్మరించుకుంటున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత గొప్ప వ్యక్తుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు చేరేందుకు కృషిచేయాలని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని గురువారం కాకినాడ రామారావుపేట, సీబీఎం స్కూల్-ఫెలోషిప్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహనికి జెడ్‌పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, శాసనమండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావు, కాకినాడ అర్బన్ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జెడ్‌పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, కాకినాడ ఆర్‌డీవో బీవీ రమణ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి కె.మయూరి, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ అసిస్టెంట్‌కు రైతుల సత్కారం

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలం గుమ్మి లేరు గ్రామ రైతు భరోసా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పృథ్వీని రైతులు గురువారం ఘనంగా సత్కరించారు. సార్వా వరి ధాన్యం సకాలంలో కొనుగోలు చేయడంలో అగ్రికల్చరల్ అసిస్టెంట్ పృథ్వీ సహకారం వెలకట్టలేనిదని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా రైతులు సర్పంచ్ గుణ్ణం రాంబాబు, మండల వ్యవసాయ అధికారిని లక్ష్మీ లావణ్య సమక్షంలో పృథ్వీని సత్కరించి ఆయన సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్బికే సిబ్బంది, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

అరబిందో ఆధ్వర్యంలో సెంట్రలైజ్డ్ హైటెక్ కిచెన్ ప్రారంభం

విశాలాంధ్ర - కాకినాడ : అరబిందో ఫార్మా ఫౌండేషన్, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కాకినాడ జిల్లా తొండంగి మండలం పెరుమాళ్లాపురంలో రూ.12 కోట్లతో నిర్మించి నిర్వహించే కేంద్రీకృత వంటశాలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రహదారులు, భవనాల శాఖా మంత్రి దాడిశెట్టి రాజా ప్రారంభించారు. ఈ కేంద్రీకృత వంటగది తొండంగి, ఉప్పాడ కొత్తపల్లి మండలాల్లోని 38 గ్రామాలలో ఉన్న 40 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 6000 మంది పిల్లలకు పరిశుభ్రమైన పరిస్థితులలో తయారు చేసిన పౌష్టికాహార అల్పాహారాన్ని ప్రతిరోజు ఉదయం 08.30 గంటల కల్లా అందిస్తుంది. ఈ కేంద్రీకృత వంటశాల నిర్మాణ మరియు 4 సంవత్సరాల నిర్వహణ కొరకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ సుమారు 12 కోట్ల రూపాయలను కేటాయించింది. కాకినాడ తొండంగి మండలం పెరుమాళ్లాపురం గ్రామంలో కెఎస్‌ఇజెడ్ లిమిటెడ్ ఇచ్చిన 2 ఎకరాల స్థలంలో 5,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో వంటగదిని అన్ని వసతులతో నిర్మించారు. ఈ బృహత్తర ప్రాజెక్ట్, ప్రభుత్వ పాఠశాలలో చదివే ఏ విద్యార్థి కూడా కుటుంబ పరిస్థితుల దృష్ట్యా ఆకలితో చదువుకు దూరంకాకూడదని, స్కూల్ డ్రాప్ ఔట్స్‌ను తగ్గించి మెరుగైన ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలనే సదుద్దేశ్యంతో ప్రారంభించారు.

క్రీస్తుమార్గం అనుసరణీయం

విశాలాంధ్ర - గోపాలపురం : ప్రపంచ మానవాళిని రక్షించేందుకు యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చాడని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. గురువారం స్థానిక ఉప్పరగూడెంలోని సెయింట్ పీటర్స్ లూథరన్ ప్యారిస్ చర్చ్ నందు గోపాలపురం మండల పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీస్తు యేసు చూపిన మార్గాన్ని ప్రజలకు బోధించి వారిని సన్మార్గంలో నడిపించుటకు సేవకులు ప్రయాసపడాలన్నారు. ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దైవత్వంలో ప్రేమను చాటటంలో ఆయనకు మించిన వారు లేనే లేరని ఏసుక్రీస్తును కొనియాడారు. గోపాలపురం సొసైటీ చైర్మన్ కోసం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ ప్రపంచ పండుగ అని కులమతాలకు అతీతంగా ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు చేతుల మీదుగా సేవకులకు బ్యాగులు అందించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి ముల్లంగి శ్యాంసుందర్ రెడ్డి వింత అమర ప్రసాద్ రెడ్డి సేవకులు తానేటి రాజు జాన్ పాల్ జకర్యా శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సచివాలయ వ్యవస్థ పునాది

విశాలాంధ్ర - దేవరపల్లి : గ్రామాల అభివృద్ధికి సచివాలయ వ్యవస్థ గట్టి పునాది లాంటిదని ఎంపీపీ కేవీకే దుర్గారావు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న సచివాలయ సిబ్బంది శిక్షణా తరగతులకు

ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కల్లూరి ఉమామహేశ్వరశర్మ అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీపీ దుర్గారావు మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ గ్రామాలకు వెన్నెముక వంటిదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి గ్రామ పరిపాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందన్నారు. సచివాలయ వ్యవస్థ పటిష్ఠంగా ఉండటం వలన కరోనా సమయంలో ఎంతో ఉపయోగపడిందని ఎంపీపీ దుర్గారావు తెలిపారు. సచివాలయ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని, సచివాలయ సిబ్బందికి శిక్షకులు సూచనలు సలహాలు ఇచ్చారు. జెడ్పీటీసీ పొట్టి స్వర్ణలత, ఎంపీడీవో కల్లూరు ఉమామహేశ్వర శర్మ, సచివాల సిబ్బందికి సూచనలు సలహాలు వారు నిర్వహించవలసిన బాధ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్, పచ్చ రాంగోపాల్, దుగ్గిన గంగాధర్ రావు, గ్రామ కార్యదర్శులు కిషోర్, రామచంద్రరావు, మండల పరిషత్తు సూపరింటెండెంట్ జి. శాంతి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్ సమస్యలపై వైద్య ఉద్యోగుల సంఘం వినతి

విశాలాంధ్ర - కాకినాడ : ఏఐటీయూసీ అనుబంధ కార్మికసంఘం ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రి అదనపు పర్యవేక్షణాధికారి, వైద్యవిద్య డైరెక్టర్ సత్యవరప్రసాద్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైద్య ఉద్యోగుల సంఘం జీజీహెచ్‌శాఖ అధ్యక్షుడు కట్టిమేను మోహనరావు, బ్రాంచ్ సెక్రటరీ బుడ్డిగ స్వామిబాబు ప్రభుత్వాసుపత్రిలోని సమస్యలపై డీఎంఈకి వినతిపత్రం అందచేశారు. జీజీహెచ్ లాబ్‌కు సెల్‌కౌంటర్ ఎనలైజర్లను ఇప్పించాలని, జీజీహెచ్ రోగనిర్ధారణ పరీక్షకేంద్రాల్లో మాన్యువల్ విధానంలో రక్తపరీక్షలు నిర్వహించడంవల్ల ఆరోగ్యశ్రీ రోగులు అధికసమయంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏడాది కాలంగా జీజీహెచ్ లాబ్స్‌తోపాటు ఆర్‌ఎంసీ పరిధిలో నిర్వహిస్తున్న క్లినిక్ పెథాలజీ, బయోకెమిస్ట్రీ 24గంటల లాబ్‌లలో కెమికల్స్, రీఏజెంట్ల కొరత కారణంగా పరీక్షల నిర్వహణకు ఇబ్బంది కలుగుతుందన్నారు. గత రెండుసంవత్సరాలుగా పనిచేయని థైరాయిడ్ పరీక్షల నిర్వహణ యంత్రం, ఎం.ఆర్.ఐ.స్కానింగ్ యంత్రాలను పునరుద్ధరించి రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని కోరారు. దీంతోపాటు జీజీహెచ్ రేడియాలజీ విభాగంలో డిజిటల్ ఎక్స్‌రే ఇప్పించాలని, ఈ విభాగంలో రెగ్యులర్ పోస్టులు 9 ఉండగా ఆరుగురు మాత్రమే ఉన్నారని, ఖాళీగా వున్న 3రెగ్యులర్ పోస్టులు భర్తీచేయాలని, ఔట్‌సోర్సింగ్ భర్తీ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. డీఎంఈని కలిసినవారిలో ఏపీఎంఈ కోశాధికారి వి.ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ చైతన్య బ్యాంకు ప్రారంభం

విశాలాంధ్ర - పెదపూడి : గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉత్తమ సేవలందిస్తూ ప్రగతి పథంలో ముందుకు సాగుతున్న బ్యాంక్ గ్రామీణ చైతన్య బ్యాంక్ అని ఆ బ్యాంక్ చైర్మన్ టి. కామేశ్వరరావు అన్నారు. పెదపూడి గ్రామంలో 237వ ఆ బ్యాంక్ బ్రాంచిని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ కామేశ్వరరావు మాట్లాడుతూ పూర్వపు గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో సుమారు రూ.15,000 కోట్లు పైబడి వ్యాపారం చేస్తున్నారన్నారు. తమ బ్యాంక్ నుంచి వినియోగదారులకు అందిస్తున్న సేవలు, సౌకర్యాలపై వివరించారు. తమ బ్యాంక్ నుంచి ప్రధానమంత్రి జనధన్ ఖాతాలు, ఇన్సూరెన్స్, పెన్షన్ పథకాలు పొందవచ్చన్నారు. ఈ బ్యాంక్ ప్రభుత్వ రంగ బ్యాంక్ అన్నారు. ఇతర బ్యాంక్ ల కంటే డిపాజిట్లుపై ఎక్కువ వడ్డీ ఇస్తారన్నారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఎల్డీఎం ప్రసాద్, రీజనల్ మేనేజర్ శ్రీనివాస్, స్థానిక బ్యాంక్ మేనేజర్ వేణుప్రసాద్,సిబ్బంది ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జనవరి నుంచి 1531 కొత్త పింఛన్లు

విశాలాంధ్ర - కాకినాడ : నగరపాలక సంస్థ పరిధిలో కొత్తగా మంజూరైన 1531 పింఛన్లను జనవరి నెల నుంచి పంపిణీ చేయనున్నట్లు కార్పొరేషన్ కమిషనర్ కే.రమేష్ చెప్పారు. గురువారం ఆయన కాకినాడ సీతారామనగర్, శెట్టిబలిజ రామాలయ ప్రాంతం, కృష్ణానగర్ బ్యాంక్ కాలనీ ప్రాంతాల్లో కొత్తగా మంజూరైన పింఛన్లను కమిషనర్ రమేష్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆయా ప్రాంతాల్లోని కొత్త పింఛన్ దారులతో మాట్లాడారు. పింఛన్ల మంజూరుకు సంబంధించిన విధి విధానాలు ఇతర అంశాలపై సిబ్బందితో మాట్లాడారు. ప్రస్తుతం కాకినాడలో సుమారు 30వేల పింఛన్లను అందిస్తున్నామన్నారు. తాజాగా 1531 కొత్త పింఛన్లు కూడా మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. ఇవన్నీ జనవరి నెల ఒకటో తేదీన పాత పింఛన్లతో పాటు పంపిణీ చేస్తామన్నారు. అలాగే, ప్రస్తుతం ఇస్తున్న పింఛన్ల సొమ్మును రూ.2500 నుంచి రూ.2750కి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసు కొందన్నారు. పెరిగిన పింఛన్ల మొత్తాన్ని కూడా వచ్చే నెల నుంచి అందజేసేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట టీపీఆర్‌వో మానే కృష్ణమోహన్, ఆయా డివిజన్ల సంక్షేమ కార్యదర్శులు ఉన్నారు.

SSC సర్టిఫికెట్ పోయినది

నా యొక్క SSC సర్టిఫికెట్ పోయినది. తాళ్ళపూడిలోని మా ఇంటినుండి మెయిన్ రోడ్డులో గల జిరాక్స్ సెంటర్‌కు వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు అందజేయగలరు.

ఊబా ప్రదీప్‌కుమార్,
తండ్రి చిన్న బాలయ్య,
తాళ్ళపూడి, తూర్పుగోదావరి జిల్లా.
సెల్ : 7993708745.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ఘనంగా పొట్టి శ్రీరాములు, వల్లభాయ్ పటేల్ వర్ధంతి

విశాలాంధ్ర-రాజవొమ్మంగి: గిరిజన సంక్షేమ ఆశ్రమ హైస్కూల్ బోర్నగూడెంలో పొట్టిశ్రీరాములు 70వ వర్ధంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్72వ వర్ధంతి జరిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎర్రాశాస్త్రి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్రం కోసం ఎంతో కృషి చేశారని, భారతదేశ ఉక్కుమనిషని, స్వతంత్రం వచ్చిన తరువాత మొదటి ఉపప్రధ్యానిగా,హెూం మంత్రిగా పనిచేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్రం సాధన కోసం ప్రాణాలు అర్పించిన మహానుభావుడని, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పోరాటం చేసిన తొలి వ్యక్తని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటేశ్వరరావు,బొడారపు కృష్ణ,గంగన్నదోర,విజయబాబు,పాండు, సతీష్ వీరభవాని, రాజుబాబు,శివ పాల్గొన్నారు.

మండపేటలోనే ఐసీడీఎస్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - మండపేట : మండపేట నియోజవర్గంలోని రాయవరం, కపిలేశ్వరపురంలలో ఉన్న ఐసిడిఎస్ కార్యాలయాలను ఒకే కార్యాలయంగా అనుసంధానం చేశారు. ఈ కార్యాలయాన్ని మండపేట నియోజకవర్గ కేంద్రం మండపేటలో ఏర్పాటు చేయాలని నియోజకవర్గంలోని అంగన్వాడీ కేంద్రాల ఆయాలు, వర్కర్లు కోరుతున్నారు. ఈ మేరకు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎం. బేబీ, కార్యదర్శి జి. రాణి, టి. శ్రీలక్ష్మీ, ప్రభావతి, రమణలు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. వారి అభ్యర్థన మేరకు మండపేటలో ఐసిడిఎస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ త్రిమూర్తులు వారికి హామీ ఇచ్చారు.

విద్యార్థులు క్రీడల్లోనూ సత్తా చాటాలి

విశాలాంధ్ర-గోపాలపురం : విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో తమ సత్తా చాటాలని చిట్యాల హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె. నారాయణ రావు తెలిపారు. గురువారం మండలంలోని చిట్యాల హైస్కూల్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 9న కోకో అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలు కర్నూలు జిల్లా ఆత్మకూరులో నిర్వహించగా ఈ పోటీలలో మన జిల్లా తరఫున చిట్యాల హైస్కూల్ కు చెందిన కామన నందిని విశేష ప్రతిభను కనబరిచి తృతీయ స్థానం సాధించిందని తెలిపారు. 14న బుధవారం జంగారెడ్డిగూడెంలో అండర్ 14 స్కూల్ గేమ్స్ లో నిర్వహించినటువంటి సెలక్షన్స్‌లో తమ పాఠశాలకు చెందిన కోడి సుబ్రహ్మణ్యం, కోయ ప్రదీప్ లు పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - అంబాజీపేట : శుక్రవారం చెట్లు ఆకులు తొలగించుట, సబ్‌స్టేషన్ మెయింటినెన్స్‌కు అంబాజీపేట మండలం పరిధిలో అంబాజీపేట, మాచవరం, వాకలగరువు, తొండవరం, నందంపూడి, జి అగ్రహారంతో పాటు 33/11 కెవి గంగలకుర్రు సబ్ స్టేషన్ పరిధిలోని గంగలకుర్రు, మొసలపల్లి, కె పెదపూడి, పాలగుమ్మి, యన్ పెదపాలెం, నడిపూడి గ్రామాలకు ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు అందరూ ఈ అసౌకర్యాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యం రవికుమార్, అంబాజీపేట ఏఈ పి. రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

సీతానగరంలో : మండలంలో కొన్ని గ్రామాలకు శుక్రవారం విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నక్కపల్లి సామ్యూల్ తెలిపారు. ఈ సందర్భంగా సామ్యూల్ మాట్లాడుతూ సీతానగరం టౌన్, రఘుదేవాపురం ఫీడర్ మెయింటనెన్స్ వర్క్ ఉండడం వలన నేడు ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాకి అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి డిపార్టుమెంటు వారికి సహకరించవలసిందిగా కోరారు.

గన్ని కృష్ణకు బండారు పరామర్శ

విశాలాంధ్ర - ఆలమూరు : మండల పరిధి పెనికేరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గన్ని రామన్న చౌదరి(విష్ణు)మాతృమూర్తి గన్ని సావిత్రమ్మ(90 సం)బుధవారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ సందర్భంగా గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపధ్యక్షులు బండారు సత్యానందరావు విష్ణువు నివాసంలో ఆయనను కలిసి పరామర్శించారు. ముందుగా సావిత్రమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బండారు వెంట డా.బీఆర్ అంబేద్కర్కోనసీమ జిల్లా తెలుగురైతు అధికార ప్రతినిధి ఈదల సత్తిబాబు, గొదవర్తి భాస్కర రావు, గూడాల ప్రభాకర్, కోన దత్తుడు, కొమ్ము నారాయుడు, పేరూరి సాయిరాం తదితరులున్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యానికి పరీక్ష

విశాలాంధ్ర - మామిడికుదురు : సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న వ్యక్తిగత నైపుణ్యాన్ని వెలికితీయడానికి సైన్స్ ప్రదర్శనలు దోహదపడతాయని మామిడికుదురు సర్పంచ్ గౌస్ మొహిద్దీన్ పేర్కొన్నారు. స్థానిక హైస్కూల్లో ఏర్పాటు చేసిన మండల స్థాయి సైన్స్ ప్రదర్శనలను గురువారం ఆయన ప్రారంభించారు. వినూత్న ఆలోచనలతో వారు మరింతగా ముందుకు వెళ్లేందుకు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుసుమ వనజ కుమారి, ఎంఈఓ ప్రసాద్ రాజు, హెచ్ఎం నిరంజన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం కల్లాలపైనే కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర - ఏలూరు : రైతులు పండించిన ధాన్యాన్ని కళ్లాలపైనే కొనుగోలు చేయాలని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పవరుపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతుల కష్టాన్ని దళారులు, మిల్లర్లు దోచుకోకుండా రైతులకే దక్కేటట్లు ధాన్యం కొనుగోలు విధానాన్ని ప్రవేశపెట్టామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రకటించిందని, ఆచరణలో ఇందుకు విరుద్ధంగా సాగుతోందన్నారు. జిల్లాలో 3.80 లక్ష మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా నేటికీ 1 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని చెప్పారు. కొనుగోలు చేసిన 21 రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని చెప్పారని, రూ. 200 కోట్ల ధాన్యం కొనుగోలు చేయగా ఇంత వరకూ రూ.68కోట్లు జమ చేయడం శోచనీయమన్నారు. నెల రోజులు దాటినా నేటికీ డబ్బులు చెల్లించలేద న్నారు. ఒక ప్రక్కన క్షణ క్షణానికి మారిపోతున్న వాతావరణం, మరో ప్రక్కన ప్రభుత్వ నిబంధనల వల్ల రైతులు తమ పంటను కాపాడుకోవడం, మిల్లులకు చేర్చడం పెద్ద యజ్ఞంలా మారించన్నారు. కోసిన పంటను నారాల తరబడి కళ్లాలమీదే ఉంచుకొని కాపాడుకోవలసిన దుస్థితి ఎదురవుతోందన్నారు.చివరికి సరిపడా సంచులు సరఫరా చేయడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. ధాన్యం ఉత్పత్తిలో కూడా నిబంధనలు విధించి 60 సంచులకు మించి అవ్వకపోవడం, ఇచ్చే సంచులు చికికిపోయి నాణ్యత లేనివి ఇవ్వడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.కిషోర్ పాల్గొన్నారు.

దిగజారిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతుందని రాష్ట్రాన్ని పరిపా లించే వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను అయోమయంలో పడేలా చేసిందని టిడిపి సీనియర్ నాయకులు పరిమి రాంబాబు పేర్కొన్నారు. మండలంలో రామనజపురం గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎర్రమళ్ళ రాజు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, రాష్ట్ర ప్రజలపై నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో నిలువు దోపిడీ చేస్తున్నారని రాష్ట్ర అభివృద్ధిలో వైసిపి ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు. క్లస్టర్ ఇంచార్జ్ పారేపల్లి నరేష్ మాట్లాడుతూ రానున్న 2024 ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రిగా ప్రతి ఒక్కరూ ఎన్నుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాసారపు వెంకటేశ్వరరావు , మల్ల బత్తుల, చిన్న రాజు, తుమ్మల నాగు, సంగోజు శ్రీను, సూరపురెడ్డి నాగు, కోనే శ్రీను మహిళలు పాల్గొన్నారు.

ధాన్యం ఎగుమతి చేయించండి

విశాలాంధ్ర - చాట్రాయి: లారీలు రప్పించండి, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎగుమతి చేయించండి రైతులు నరకయాతన పడుతున్నారు అంటూ తెలుగు రైతు ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారు సిహెచ్ విశ్వనాథరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతు భరోసా కేంద్రాల ఆధ్వర్యంలో ప్రారంభించిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు సమస్యలకు నిలయంగా మారాయన్నారు. ధాన్యం కాటా వేసిన తర్వాత ఎన్నిరోజులు గడుస్తున్నా లారీలు రావడంలేదన్నారు. ఇటీవల వచ్చిన వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని రక్షించుకోవడానికి కనీస రక్షణ సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. రాత్రింబవళ్లు భార్యా పిల్లలతో రైతులు నరకం చూశారన్నారు. లారీలు వెంటనే రప్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మోరంపూడి రమేష్, రాయవరపు పుల్లారావు, కంచర్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరంలో ఇదేంకర్మ

విశాలాంధ్ర-వీరవాసరం: వైసీపీ ప్రభుత్వం గత మూడున్నర సంవత్సరాలుగా ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోతున్నందున రాష్ట్రవ్యాప్తంగా ఇదేంకర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని జిల్లా పార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్‌చార్జి తోట సీతారామలక్ష్మీ అన్నారు. వీరవాసరం గ్రామ అధ్యక్షుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపల్లి వెంకట్ ఆధ్వర్యంలో ఇదేంకర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని గురువారం వీరవాసరంలో నిర్వహించారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో పక్కా సిమెంట్ రోడ్లు, మురుగునీటి డ్రైనేజీలు నిర్మాణం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవని, ప్రస్తుత ప్రభుత్వంలో పరిసరాలను పరిశుభ్రం చేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు ఇదేంకర్మ డ్రైనేజీలకని వాపోతున్నారన్నారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇదేంకర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రజా

సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇదేంకర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా దిగ్విజయంగా నడుస్తుందని స్థానిక ప్రజల సమస్యలను స్వచ్ఛందంగా తెలపడానికి ముందుకు వస్తున్నారని వివరించారు. జిల్లా అధికార ప్రతినిధి క్లస్టర్ ఇంచార్జ్ వీరవల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ వీరవాసరం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. వీరవాసర గ్రామ అధ్యక్షుడు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపల్లి వెంకట్ మాట్లాడుతూ భీమవరం నియోజవర్గం 1వ క్లస్టర్ యూనిట్లలోని బూత్ ల వారీగా ప్రతి ఇంటి వద్దకువెళ్లి వారి సమస్యలను నమోదు చేసి ఆ పత్రాలను నియోజకవర్గ కార్యాలయానికి పంపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మైలాబత్తుల ఐజాక్ బాబు, వీరవాసరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కముజు హరిబాబు, టిడిపి నాయకులు యరకరాజు గోపాలకృష్ణరాజు, కడలి వాసు, ఆకుల బాలరాజు కుక్కల సత్యనారాయణ, మామిడిశెట్టి సత్యనారాయణ కడలి నెహ్రూ, పంపన సుధాకర్ వీరవల్లి గణేష్, తమ్మినీడి నాగేశ్వరరావు, కొడమంచిలి లక్ష్మీనారాయణ, గణేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

విశాలాంధ్ర-భీమవరం : పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాల యంలో గురువారం జిల్లా ఎస్‌పి యు. రవిప్రకాష్ పూలమాలవేసి ఘన నివాళులు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అమరజీవి, స్వతంత్ర సమరయోధుడు శ్రీపొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు అనే అసాధ్యమైనటువంటి సమస్యను కూడా శాంతియుత నిరసన ద్వారా సుసాధ్యం చేయవచ్చని నిరూపించిన గొప్ప వ్యక్తి, అజరామ రుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి. సిఐ ఆకుల రఘు, డి.ఎస్.పి. రిజర్వు యం. సత్యనారాయణ, డిఫిఐ. ఎఐ రామ్ మోహన్, రిజర్వు పోలీస్ సిఐ శ్రీకాంత్, డిసిఆర్ బి సిఐ ఇతర రిజర్వ్ ఎస్ఐలు సిబ్బంది అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గణపవరంలో: అప్పట్లో తమిళనాడులో కలిపి ఉన్న ఆంధ్ర రాష్ట్రం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడడానికి కృషిచేసిన పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆయన ప్రాణాలను అర్పించారని ప్రముఖ న్యాయవాది గుడ్ల వెంకట కృష్ణారావు అన్నారు. గురువారం గణపవరం మండలం పిప్పర శాఖ గ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు 70 వర్ధంతిని ఘనంగా నిర్వహిం చారు. గ్రంథాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వి. రంగారావు, ఇందుకూరి వెంకట నరసింహ రాజు(ఐవిరాజు), గ్రామ పెద్దలు ,చదువరులు, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో : టిడిపి మండల ఉపాధ్యక్షుడు నిమ్మగడ్డ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణ అధ్యక్షతన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక కన్నాపురం రోడ్డులో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహాని వద్ద నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి బొరగం శ్రీనివాసరావు హాజరయ్యారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు శాంతియుతంగా నిరాహార దీక్ష చేపట్టి ప్రత్యేక ఆంధ్రా ను సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు, మేకల నాగేంద్రప్రసాద్, రాచూరి మదన్ పట్టణ ఉపాధ్యక్షుడు పులపల్లి

వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

తణుకులో : ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను సైతం అర్పించిన అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. గురువారం అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా తణుకు కోర్టు ఆవరణలో ఉన్న శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు , తదితరులు

పాల్గొన్నారు.

టి.నరసాపురంలో: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని టి నరసాపురం గ్రామ కమిటీ ఆర్య వైశ్య సంఘం కార్యదర్శి అద్దంకి రవి తెలిపారు. టి నరసాపురంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.ముందుగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర ప్రదేశ్ అవతరణ కోసం నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహా వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజన్ ఇంగ్లీషు మీడియం పాఠశాల కరస్పాండెంట్ పురం శ్రీనివాస్, మందం ఆదిత్య కుమార్, మాదంశెట్టి మల్లికార్జున రావు, బచ్చు సూర్యనారాయణ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో: అమరజీవి పొట్టి శ్రీరాములు 70 వర్ధంతి సందర్భంగా టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గునుపూటి తిరుపాల్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు మూలకారకుడైన అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ ఆంధ్రుల ప్రత్యేకరాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఆత్మార్పణకు నేటితో 70 ఏళ్లు పూర్తవుతున్నాయని భాషప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగాన్ని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్, నాయకులు మాదాసు కనకదుర్గ సయ్యద్ నరసింహాబేగం, గంటా త్రిమూర్తులు, పంతం వెంకటసతీష్ మైలాబత్తుల ఐజక్ బాబు,చిరుకురి రామకృష్ణచౌదరి, పడమట సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డీఎన్నార్ లో: డిఎన్నార్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఏవో పి రామకృష్ణంరాజు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సోమరాజు, చెరుకువాడ రంగసాయి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ చెల్లబోయిన రంగారావు, అనిల్ దేవ్, అధ్యాపకులు జ్యోతి, కె.గౌతమ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అఖండ అన్నసమారాధన

విశాలాంధ్ర- వీరవాసరం : జిలాల్లోనే ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్న నందమూరిగరువు ఆంజనేయ స్వామి హనుమద్వ్రత 57వ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆలయం వద్ద అఖండ అన్నసమారాధనను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆలయాన్ని విద్యుద్దీపాలంకరణ, ప్రత్యేక పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అన్న సమారాధన సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా స్వామివారిని వేలాదిమంది భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ నిర్వహకులు కొప్పినీడి శ్రీనివాసరావు దంపతులచే ఆలయ పూజారి ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారుజాము నుండీ ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. స్వామి వారి సంకీర్తనలు, భజనలు నిర్వహించారు. ఉదయం 11 గంటలకు భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు కలిగిన హనుమ ఆలయం వద్ద నిర్వహించిన అన్నసమారాదనలో భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద గ్రామానికి చెందిన భజన సమాజం వారిచే భజనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ నిర్వాహకులు, పోలీసులు దగ్గరుండి పర్యవేక్షించారు. ఆయా కార్యక్రమాలలో కమిటీ సభ్యులు కొప్పినీడి శ్రీనివాసరావు, మేకల కొండ, నక్కెళ్ల అప్పారావు, యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కేసీబీఎస్‌లో పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర - కాకినాడ : ది కాకినాడ కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ (కేసీబీఎస్)లో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక సూర్యారావుపేటలోని కేసీబీఎస్ ప్రధాన కార్యాలయంలో సంస్థ ఉపాధ్యక్షుడు రెడ్డి వీర రాజేంద్ర కుమార్, కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు ముత్తా మధు, ముమ్మిడి వెంకట రమణ, మేనేజర్ చీమలకొండ గంగాధరం,

ఉద్యోగులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంస్థ ఉపాధ్యక్షుడు రెడ్డి వీ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమన్నారు. సంస్థ కార్యదర్శి ముమ్మిడి గోవిందు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు వంటి త్యాగధనులను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

పెదపూడిలో పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర - పెదపూడి : రాష్ట్రం కోసం ఆమరణదీక్ష చేసి ప్రాణ త్యాగానికి పాల్పడిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఎంపీపీ కేతా తులసి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేతా తులసి మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజలకు మద్రాస్ ప్రెసిడెన్సీ నుంచి ప్రత్యేకంగా తెలుగు రాష్ట్రం కావాలని. మాద్రసులో 1952 అక్టోబర్ 19 బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహార దీక్ష ప్రారంభించారన్నారు. సాధరణంగా ప్రారంభమైన దీక్ష క్రమంగా ప్రజల్లో ఊపందుకుందన్నారు. ప్రజలు శ్రీరాములుకు మద్దతుగా సమ్మెలు, ప్రదర్శనలు చేశారన్నారు. రాష్ట్రం ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయకపోవడంతో చివరికి 1952 డిసెంబర్ 15న అర్ధరాత్రి ఆశయ సాధనలో ప్రాణాలర్పించి అమరజీవి అయ్యాడన్నారు. జాతిపిత మహాత్మ గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహానీయుడు. పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ భాస్కర్, ఈఓపీఆర్డీ కె.హరికృష్ణ సత్యరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ఏపీఓ నాగమణి, వైఎస్సార్సీపీ పార్లమెంటు నియోజకవర్గం బీసీ సెల్ కన్వీనర్ కేతా శ్రీను సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసు, సిబ్బంది. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్‌లకు ఘన నివాళి

విశాలాంధ్ర - తాళ్ళపూడి : ఆంధ్ర రాష్ట్ర పిత పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీ విజేత హై స్కూల్ లో కరస్పాండెంట్ మోపిదేవి విజయలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహిం చారు. విద్యార్థులు పొట్టి

శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత దేశ ఉక్కు మనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి విద్యార్థులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, భారత దేశంలో ఉన్న స్వతంత్ర సంస్థానాలన్నింటినీ ఏకం చేసి భారత యూనియన్ లో కలిపిన ఉక్కు మనిషి పటేల్ అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె శ్రీనివాస్, ఆర్ నరేష్, కరుణ లు మాట్లడుతూ గొప్ప గొప్ప వ్యక్తుల జీవితాలు విద్యార్థులకు మార్గదర్శకం అని పిల్లలు జీవిత చరిత్రలను చదవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, దివ్య పాల్గొన్నారు.

అదనపు ఖర్చుల భారం వద్దు..రవాణా కిరాయి చాలు

విశాలాంధ్ర - రావులపాలెం : ది ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ తీసుకున్న నిర్ణయం మేరకు ఈ నెల 15వ తేదీ నుంచి లారీలకు లోడింగ్, అన్ లోడింగ్, గుమాస్తా రుసుములు, ఆశీలు తదితర అదనపు ఖర్చులను లోడు చేసిన సరుకుల యజమానులే భరించాలని, ఈ నిబంధనను లారీ యజమానులంతా అమలు చేస్తారని, వ్యాపారులు, కూలీలు తమకు సహకరించాలని రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవి ఈశ్వరరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు దుగ్గన నాగరాజు ప్రకటించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలోని కోనసీమ కళ్యాణ మండపంలో బుధవారం సాయంత్రం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ సమావేశం దుగ్గన నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఉత్పత్తి దారుల నుంచి వినియోగదారులకు వస్తువులు చేరేందుకు ఉన్న సప్లయ్ చైన్‌లో లారీలు, లారీ ట్రాన్స్ పోర్టులు ఒక భాగమన్నారు. పారిశ్రామిక ఉత్పత్తులు వినియోగదారులకు చేయడంలో రవాణా రంగం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి లోడింగ్, అన్ లోడింగ్, కూలీ ఖర్చులు లేకుండా సరుకు రవాణా కిరాయిలు మాత్రమే తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాకపల్లి స్వామినాయుడు, కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తుమ్మల లక్ష్మణస్వామి ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి వీర వెంకయ్య, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు నందం సత్యనారాయణ, తమనంపూడి అమ్మిరెడ్డి, మేడపాటి త్రిమూర్తులురెడ్డి, కలిదిండి శ్రీనురాజు, టి. సురేంద్ర రెడ్డి, చప్పిడి వరప్రసాద్, పెదపళ్ళ కృష్ణ, అడపా గోపి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు కర్రి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర - కాట్రేనికోన : అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కాట్రేనికోన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెరుకు రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు గ్రంధి నానిబాబు మాట్లాడుతూ తెలుగు వారి కోసం, తెలుగు జాతి కోసం భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలని 58 రోజుల పాటు చేసిన ఆమరణ దీక్ష తెలుగు వారంతా కలిసుండాలని పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. మద్రాసులో తెలుగు వారిపై వివక్షను తట్టుకోలేక నా ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్ర అందించాలని చేసిన ప్రాణత్యాగం నేడు మన ఆంధ్రుల రాష్ట్రమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ గ్రంధి నానాజీ, నాయకులు గ్రంధి రమేష్, మోటమర్రి సత్యనారాయణమూర్తి, కొత్తగుండు రాంబాబు, గ్రంధి నాగేశ్వరరావు, మోటమర్రి ఆదినారాయణ, గ్రంధి మణికంఠ, గ్రంధి సత్తిబాబు, చెరుకు రామ లింగేశ్వరరావు, అనిల్, గ్రంధి బద్రి సురేష్, కంచర్ల శ్రీనివాస్, చెరుకు రాంబాబు, సుతాపల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగం చిరస్మరణీయం

విశాలాంధ్ర - మండపేట : అమరుల త్యాగాలు చిరస్మరణీయంగా నిలుస్తాయని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆయనకు నివాళులర్పించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా మండపేట టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలసి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపొట్టి శ్రీరాములు ఒక భారతీయ విప్లవకారుడని పేర్కొన్నారు. ఆయన ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశివిశ్వనాథం, వాకచర్ల గుప్తా, సిద్ధిరెడ్డి రామన్న, కట్టుమేను వీర్రాజు, నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులు మందపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజానగరంలో : అమరజీవి పొట్టి శ్రీరాములు వంటి మహనీయులు ఆశయ సాధన కై ప్రతిఒక్కరు కృషి చెయ్యాలని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండవల్లి వెంకన్న బాబు,రాజానగరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సముద్రాల రాంబాబు అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన రాజానగరంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం జరిగిన వర్ధంతి వేడుకల్లో వారు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోసం ప్రాణ త్యాగం చేసిన విషయాన్ని అందరూ కొనియాడారు. తొలుత శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కంకటాల మహేష్, కార్యదర్శి కొత్త బాపిరాజు, కోశాధికారి గ్రంధి రాజా, ట్రెజరర్ దవులూరి శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు గ్రంధి నానబ్బులు, జిల్లా మహిళా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షురాలు సముద్రాల కల్పన, జిల్లా సంయుక్త కార్యదర్శి దవలూరి లలిత లక్ష్మీ, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కంచి కామాక్షి అమ్మవారి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర - అంబాజీపేట : మండలంలోని ముక్కామలలో కామాక్షి అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం స్థానికులు భూమి పూజను నిర్వహించారు. కంచి కామకోటి పీఠం శ్రీ కామాక్షి అమ్మవారి అనుగ్రహం వల్ల ముక్కామల గ్రామంలో సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ అన్నారు. ఇటీవల స్థానికంగా బ్రహ్మసత్రం

నిర్వహించిన దువ్వూరి లక్ష్మినారాయణ సోమయాజులు దంపతులు, ఏలేశ్వరపు రాధాకృష్ణ దంపతులు, భమిడిపాటి శేఖర్ దంపతులు అమ్మవారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్వామీజీకి ఘన స్వాగతం పలికారు.